విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 30, ఆగస్టు 2025

రాగులపాడు వద్ద తూము ఏర్పాటు కోసం ఉద్యమం చేస్తాం

▸ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోవిందు

విశాలాంధ్ర-గుంతకల్లు: రాగులపాడు దగ్గర తూము ఏర్పాటు చేసే వరకు సిపిఐ పార్టీ పోరాడుతుందని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిందు అన్నారు. పట్టణంలో సీపీఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బిగోవిందు, సీపీఐ ప్రజా సంఘం జనసేన దళ్ రాష్ట్ర సభ్యులు మురళీకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వీరభద్రస్వామి హాజరైనారు. వారు మాట్లాడుతూ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలో ఒంగోలులో ఘనంగా నిర్వహించామని, పార్టీ 100 సంవత్సరాల పండుగ వేడుకలను రెడ్ వాలంటీర్స్ వివిధ కళా నైపుణ్యం కలిగిన ప్రజానాట్యమండలి వారి సాంస్కృతి కళాకారుల నృత్యాలతో ఈ మహాసభలు ర్యాలీ ఆనందోత్సవా లతో బహిరంగ సభ వరకు సాగిందినీ అన్నారు. ముఖ్య ఆహ్వానితులుగా జాతీయప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు జేవి సత్యనారాయణమూర్తి ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు డి.జగదీష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, గుజ్జుల ఈశ్వరయ్య,తదితరులు నేతృతంలో సభ నిర్వహించామన్నారు. సభలో ప్రధానంగా స్వర్గీయకామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. తదనంతరం బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కూటమి పాలనను ఎండగట్టారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని, స్మార్ట్ మీటర్లు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 40 అంశాలుపైన తీర్మానం చేశామని .. ప్రధానంగా విశాఖఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలని. గుంతకల్లులో ఏసీఎస్ మిల్లును పరిశ్రమను తెరిచి టెక్స్టైల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని, రాగులపాడు దగ్గర తూము ఏర్పాటు చేసి గుంతకల్లు గుత్తి పామిడి మండలాల్లో ఉన్న చెరువులకు కుంటలకు తాగునీరు సాగునీరు ఇవ్వాలని, కసాపురం బ్రిడ్జి పై ఓవర్ బ్రిడ్జిగా నిర్మించాలని, ధర్మవరం గేటు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, తీర్మానం చేయడం జరిగిందినీ అన్నారు. రాష్ట్రపార్టీలో మంచి అవకాశాలు ఇచ్చినందుకు, సీపీఐ రాష్ట్ర సమితికి, జిల్లా పార్టీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్. సీపీఐ పట్టణ సహకార దర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యులు, దాసరి శ్రీనివాసులు, వెంకట నాయక్, సూర్యనారాయణ, డైమండ్నూరు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మనమలలో అపశృతి

గణనాథుని విగ్రహం కిందపడి ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండలంలోని కుమ్మనమల గ్రామంలో వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. వినాయక మండపం నుండి భారీ వినాయకున్ని క్రేన్ ద్వారా నిమజ్జనానికి తరలిస్తున్న సమయంలో క్రేన్ నుండి విగ్రహం కిందపడి ఇద్దరికీ గాయాలయ్యాయి, గ్రామస్తులు హుటాహుటిన గాయపడిన ఇద్దరినీ అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శవంతమైనవి

విశాలాంధ్ర-ఉరవకొండ : బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శవంతమైనవని నేటి తరం యువత కనుమరుగు కాకుండా వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కర్ణాటక రాష్ట్రానికి చెందిన బంజారా సంఘం ప్రతినిధి లాల్ సింగ్ భూక్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వజ్రకరూరు మండలం రూప నాయక్ తండాను సందర్శించి బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సామా సంగ్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంజీ నాయక్ తనయుడు కిముసంగ్ సంతతి వారిని కలుసుకోవడం ఆనందంగా ఉందని రూపా నాయక్ తండాలో సంస్కృతి సంప్రదాయాలు సజీవంగా నేటికీ కొనసాగుతున్న అంటే అందుకు బంజారా నేత కేశవ్ నాయక్ కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. కార్తిక మాసంలో జరిగే మూడు రోజుల భోగ్ కార్యక్రమానికి బీజాపూర్ నుంచి వందలాది మంది తండాకు వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బంజారా సంఘం నేత ఎస్కే కేశవ్ నాయక్, దాసునాయక్, సుబ్రహ్మణ్యం నాయక్, దేశానాయక్, నారాయణ నాయక్, ఆర్.ఎం చంద్రమోహన్ నాయక్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

వైసీపీ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షునిగా నార్పల పట్నం ఫణీంద్ర

విశాలాంధ్ర-నార్పల : శింగనమల వైసీపీ బీసీ సెల్ అధ్యక్షునిగా నార్పల గ్రామానికి చెందిన పట్నం ఫణీంద్ర నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి, శింగనమల నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త సాకే శైలజనాథ్, రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్య నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు..

తప్పుడు సమాచారం ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-తాడిపత్రి : సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఫార్వర్డ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు ఏదైనా విషయాన్ని ఫొటోస్, వీడియోస్ని ఇతరులకు పంపించే ముందు ఆ విషయం నిజమా కాదా అని తెలుసుకొనకుండా సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్బుక్లలో ఇతరులకు పంపకూడదన్నారు. కొంతమంది వ్యక్తులు శుక్రవారం సాయంత్రం సమయంలో ఎప్పుడో జరిగిన పాత వీడియోను ఇప్పుడు జరిగినట్లుగా సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేశారు. ఆ విధంగా పంపడం వలన అది ఇతర సమస్యలకు దారి తీస్తుందన్నారు.

పవర్ ప్లాంట్ ఏర్పాటుకు రైతులు సహకరించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని ఎలంజి గ్రామంలో తహసీల్దార్ మునివేలు శుక్రవారం గ్రామ సచివాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా నిర్వహిస్తున్న పవర్ ప్లాంట్కు పవర్ విద్యుత్తు స్తంభాలు వేయడానికి ప్రతి రైతుకు 5 సెంట్ల స్థలం అవసరం ఉందని.. దానికి సంబంధించిన డబ్బులు నష్టపరిహారం కంపెనీ కట్టిస్తుందని అందుకు రైతుల సహకరించి పవర్ప్లాంట్ విభిన్నతి అందరూ భాగ స్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ యాజమాన్యం సిబ్బంది వీఆర్వో యుగంధర్రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అవిశ్రాంత పోరాటం చేయడమే సీపీఐ లక్ష్యం

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలో సీపీఐ పార్టీ ఆఫీసులో మండల సహాయ కార్యదర్శి ముల్లా సర్వస్వలి ఆధ్వర్యంలో నూతన సమావేశం కార్యవర్గం నిర్వహిం చారు. మండల కార్యదర్శి ఎం.గౌస్ పీర్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపైన, స్మార్ట్ మీటర్లపైన పోరాటం చేస్తుందన్నారు. రాబోయే లోకల్ ఎలక్షన్కు సీపీఐ సిద్ధం అవుతుం దన్నారు. మండల వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో గ్రామాలలో సీసీ రోడ్లు, ఎలక్ట్రిసిటీ విద్యుత్ స్తంభాలు, కనెక్షన్లు, విద్యుత్ స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు, గృహాలకు స్మార్ట్ మీటర్లు, ఉచిత ఎన్టీఆర్ స్రవంతి నీటి కనెక్షన్లు, ఇంటి స్థలం లేని నిరుపేదలకు గ్రామాల్లో 3సెంట్లు పట్టణంలో 2 సెంట్లు స్థలంతో పాటు పేదోడుకి సొంత ఇల్లు కల నెరవేరాలంటే రూ.5 లక్షలు ఇవ్వాలి, రైతులకు తక్షణమే యూరియా ఎరువులు సకాలంలో అందించా లని, రైతుకు అన్నదాత సుఖీభవ ఆర్థిక సాయం ఒకేసారి రూ.20 వేలు ఇవ్వాలని, 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు నెలకు 1500 వందల రూపాయలు ఇవ్వాలని పోరాటం చేసిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేదోళ్లకు సరైన వైద్యం, ఉచిత బస్సు ప్రయాణం ఆంధ్ర బార్డర్ వరకు కొనసాగించాలని.. ఇంటి వద్దకే వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని నివేదికను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు విడతల వారిగా పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నూతన కౌన్సిలర్ ఎంగౌస్ పీర్, మండల సహాయ కార్యదర్శి ముల్లా శర్మ స్ వల్లి,పట్టణ కార్యదర్శి బి.హనుమేష్, ఎస్పీ జన్, హసీనా, ఇన్సాఫ్, మన్సూర్, అబిదాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

అమ్మ భాష.. తెలుగు భాష

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: తీయని పదాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలకు తెలుగు అమ్మ భాషా అని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం పరిపాలన భవనంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలను పురస్కరించుకొని గిడుగు చిత్ర పటానికి ఉపకులపతి , ఓఎస్డి వీసీ ఎస్.దేవన్న పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..గిడుగు వెంకట రామమూర్తి తెలుగు వాడుక భాషా ఉద్యమ పితా మహుడని, ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు, బహుభాషా శాస్త్రవేత్త, చరిత్ర కారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారిక భాషను గ్రంథరచనకు స్వీకరింప జేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు అని కొనియాడారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు పి.ఆర్. భాను మూర్తి, ఎస్.వి. సత్యనారాయణ, పి.సుజాత, వైశాలి ఘోర్పడే, నాగప్రసాద్ నాయుడు, బి.దుర్గా ప్రసాద్, జి.వి. సుబ్బారెడ్డి, బి.ఈశ్వర్ రెడ్డి, ఆర్.కిరణ్మయి, పద్మ సువర్ణ , సి.శోభా బిందు, టి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

దేశభాషలందు తెలుగు లెస్స

విశాలాంధ్ర-నార్పల : స్థానిక జూనియర్ కళాశా లలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలప్ప మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాష లెస్స అని నాడే తెలుగు భాష గొప్పదనాన్ని తెలిపారు. తెలుగు అధ్యాపకులు రంగారెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష అభ్యున్నతి కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషి ప్రయత్నాలను వివరించారు. డాక్టర్ జెన్నె తెలుగు భాషా వైశిష్టత, సాహిత్య నైపుణ్యత సరళత గురించి మాట్లాడుతూ తన తల్లి తో ఉన్న ప్రేమ అనుబంధం ఆప్యాయతల గురించిన ఒక కవిత ద్వారా పంచుకు న్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు లక్ష్మి రంగయ్య, బాబా మైనొద్దీన్, ఖాజాబీ, శివారెడ్డి, జ్యోతి, రవి, పాండురంగ, వీరేష్ పాల్గొన్నారు. మాతృభాషా విశిష్టత తెలియజేయడానికి విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులన అందజేశారు.

గోవిందవాడ జెడ్పీ స్కూల్లో..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగుభాషా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయుడు రాజ సూర్యుడు ఆధ్వర్యం లో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు రాజ సూర్యుడు మాట్లాడుతూ వ్యవహారిక భాషను అందలం ఎక్కించిన మహోన్నతుడు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. చిన్నారుల సాంస్కృత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వారి గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, విజయ్ కుమార్, వసంతమ్మ, శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు.

అనంతలక్ష్మి పాఠశాలలో..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : అనంతలక్ష్మి పాఠశాలలో మాతృభాషా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అనంత రాముడు మాట్లాడుతూ, గిడుగు రామమూర్తి జయంతినే మనం మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటామని, గిడుగు రామమూర్తి మాతృభాషకు చేసిన సేవలను కొనియాడారు. మనం ఎన్ని భాషలలో ప్రావీణ్యం ఉన్నప్పటికీ, మాతృభాషను మర్చిపోకూడదని తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ., శ్రీకృష్ణదేవరాయలకు ఎన్నో భాషలు తెలిసినప్పటికీ కూడా, తెలుగు భాషలో కూడా అతను అనేక రచనలు చేశాడని, తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేశారు. తదుపరి పిల్లలు తెలుగు తల్లి, శ్రీకృష్ణదేవరాయలు, వివిధ కవుల వేషధారణలో అలరించి నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఏఓ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు శాలిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మురుగునీరు తొలగింపు

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని గణేష్ నగర్, రెండవ రోడ్డులో ఉన్న వినాయక విగ్రహం క్రిందికి అండర్ డ్రైనేజ్ మురుగునీరు చేరి భక్తులకు అసౌకర్యం కలిగిస్తోందని జైశ్రీరామ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్లు, అవార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు, అండర్ డ్రైనేజ్ కార్మికులు తెల్లవారు జామున ఐదు గంటలకు గణేష్ నగర్ రెండో వీధిలో పర్యటించి అండర్ డ్రైనేజీలో యంత్రాల ద్వారా మురుగునీటిని తొలగించి, మురుగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గణేష్ నగర్ కాలనీవాసులు జైశ్రీరామ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డికి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్వీ రవీంద్రారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శివాజీ మహారాజ్, బాలగంగాధర్ తిలక్ చిత్ర పటాల పంపిణీ

విశాలాంధ్ర-కణేకల్లు : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కనేకల్ గ్రామంలో వెలిసిన గణనాథుల మంటపా లకు వీహెచపీ తరఫున శ్రీ ఛత్రపతి శివాజీమహారాజ్, బాలగం గాధర్ తిలక్, వారి చిత్రపటాలను అందించారు. చిత్రపటాలు భక్తులకు కనపడే విధంగా ఏర్పాటు చేసి వారు హిందూ సమాజానికి చేసిన సేవలను అందరికీ తెలియాలని కమిటీ సభ్యులు సూచించారు.

ఎస్బీఐ ఏటీఎం ప్రారంభం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని హిరేహాల్లో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా నూతన ఏటీఎం మిషిన్ను శుక్రవారం ఎస్సై గురుప్రసాద్రెడ్డి శుక్రవారం ప్రారంభిం చారు. ఎస్బిఐ యానో అప్లికేషన్ ద్వారా యానోక్యాష్ ఆప్షన్ ఉపయోగించి మొదటి లావాదేవీ కార్డులేకుండా నగదు ఉప సంహరణ చేశారు. బ్యాంకు మేనేజర్ జి.రాజేష్ కార్డు లేకుండా లావాదేవిల నిర్వహణ ఖాతాదారులకు తెలియజేశారు.

ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీ

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని ఎరువులు, మందుల షాపులను శుక్రవారం అగ్రికల్చర్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్స్ అగ్రికల్చర్ ఆఫీసర్ వాసు ప్రకాష్, సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర భూపతి, డీసీటీవో రమేష్, ఏవో ఆంజనే యులు శుక్రవారం తనిఖీలు చేశారు. అనంతరం మాట్లాడుతూ కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని భవాని ఫర్టిలైజర్, మాకం ఎంటర్ప్రైజెస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ సెంటర్లలో మందులు, యూరియా ఎరువులు తనిఖీ చేశామన్నారు. భవాని ఫర్టిలైజర్స్ షాపులో స్టాక్ వ్యత్యాసం రూ.3,98,600, మాకం షాపులో స్టాక్ వ్యత్యాసం రూ.74,000, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాపులో స్టాక్ వ్యత్యాసం రూ.1,98,650ల విలువ గల ఎరువులు వ్యత్యాసం గుర్తించి అమ్మకాలను నిలిపివేయాలని షాపు యజమానులకు ఆదేశించామన్నారు. ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వాలని, యూరియా తీసుకున్న రైతుకు 25 రోజుల తర్వాతనే మరలా యూరియా పంపిణీ చేయాలని సూచించారు.

కోలాహలంగా గణేశుని నిమజ్జనం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: భక్తుల కోలాహలం నడుమ గణేష్ నిమజ్జనం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. మూడు రోజులుగా గణేష్ విగ్రహాల ఆరాధన లో పాల్గొన్న భక్తులు శుక్రవారం సాయంత్రం ఊరేగింపుతో వెళ్లి నిమజ్జనం చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలను ట్రాక్టర్లలో ఊరేగిస్తూ డిజె సాంగ్స్తో కళ్యాణదుర్గం పట్టణం వీధుల్లో కలియతిరిగారు. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు చేశారు. పట్టణ సీఐ, ఎస్ఐలతో పాటు రూరల్ మండలాల్లో ఎస్సైలు నిమజ్జన కార్యక్రమంలో బందోబస్తు నిర్వహించారు.

గణేశా బైబై..

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో వినాయక ప్రతిమలకు ఘనంగా పూజలు నిర్వహించి మేళ తాళాలతోశుక్రవారం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. యువత బోలో గణేష్ మహారా జ్‌కే జై, బైబై వినాయక అంటూ ఉత్సాహంగా వినాయక విగ్రహాలకు పూజలు చేసి ట్రాక్టర్లపై ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పెన్నహొబిలం సమీపంలో వినాయకులను నిమజ్జనం చేశారు

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో మూడు నెలలు పొడిగింపు

కలెక్టర్ వినోద్‌కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరి మితిని మరో మూడు నెలల పాటు సెప్టెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆగస్టు 31, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేస్తున్న విలేకరులకు మాత్రమే సెప్టెంబర్1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు పొడిగింపు కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురం వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని కలెక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు.

గుంతకల్లు మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం

కమిషనర్‌పై కౌన్సిలర్లు మండిపాటు

విశాలాంధ్ర-గుంతకల్లు: మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యమని కౌన్సిలర్లు ముక్తకంఠంతో కమిషనర్‌పై మండిపడ్డారు. గుంతకల్ మున్సిపల్ ఆఫీసులో శుక్రవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ఎన్.భవాని మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ ఎన్.భవాని అధ్యక్షతన కౌన్సిల్ మీటింగ్ జరిగింది. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ 37 వార్డులో అభివృద్ధి నిలిచిపోయిందని.. పనులు పూర్తి చేయలేదని కమిషనర్‌పై మండిపడ్డారు. కౌన్సిల్ మీటింగ్ లో కౌన్సిలర్ సమస్యలు చెపుతున్నాం కానీ కమిషనర్ వాటిని వింటాడు తప్ప ఏ ఒక్క అభివృద్ధి పని చేయడం లేదని కౌన్సిలర్లు అన్నారు చైర్మన్ మీరైనా పట్టించుకోని కౌన్సిలర్లు అనగా చైర్మన్‌ను నేను చెప్పినా కూడా అధికారులు పనిచేయడం లేదని అందరి ఎదుట చైర్మన్ కంటతడి పెట్టారు.. ఇది చూసి కౌన్సిలర్లంతా కమిషనర్‌పై విరుచుకుపడ్డారు. 37 వార్డుల్లో నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేయాలని అధికారులు నిలదీశారు పనిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు అలాగే పట్టణంలో కుక్కల బెడద ఎక్కువ ఉందని పలుమార్లు మీటింగులు ఉన్నాయని చెప్పినా కూడా కమిషనర్ పట్టించుకోలేదని.. సమ్మర్ స్టోరేస్ ట్యాంకు దగ్గర హెచ్‌పీ మోటార్లు దొంగతనం చేసి నెలకు పైన అయినా కూడా పట్టించుకోలేదని.. కౌన్సిలర్లు అంతా ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్ పవన్ కుమార్ గౌడ్, కృపాకర్, వై.సుధాకర్, వైసీపీ కౌన్సిలర్లు లింగన్న, జేసీబీ భాష, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు ఎంఈ, డీఈ, ఏఈలు టీపీఆర్ఓ మోహన్, ఆర్ఐలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ తవ్వకాలపై వైసీపీ వర్సెస్ టీడీపీ

వైసిపి నేత రంగయ్యపై టీడీపీ నేతల ఫైర్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం నియోజక వర్గంలో 114 చెరువులకు సాగునీరు అందించే కుందుర్పి బ్రాంచ్ కెనాల్, బీటీపీ కెనాల్ కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనే అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారి తీస్తోంది. జీడిపల్లి రిజర్వాయర్ నుండి కుందుర్పి బ్రాంచ్ కెనాల్, భైరవానితిప్ప ప్రాజెక్టు కెనాల్ పనులు పూర్తి చేయకుండా కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు తన నియోజక వర్గానికి కృష్ణ జలాలు తీసుకెళ్లారంటూ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఏక వచనంతో మీడియా సమావేశంలో మాట్లాడటం దుమారాన్ని రేపుతోంది. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీళ్లు తీసుకువచ్చే కాల్వ పనులు సొంత డబ్బులతో చేస్తానంటూ ఎన్నికల వాగ్దానం చేసిన స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు పనులు త్వరితగతిన పూర్తి చేయాలంటూ ఏడాదికాలంగా తలారి రంగయ్య ఒత్తిడి పెంచుతున్నారు. గురువారం కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు పరిశీలించిన రంగయ్య ఘాటు విమర్శలతో ఎమ్మెల్యేపైన, చంద్రబాబుపైన విమర్శల దాడి చేశారు. దీనికి ప్రతిగా శుక్రవారం టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రూప్ వన్ ఆఫీసర్గా చంద్రబాబు ప్రభుత్వంలో పనిచేసి జగన్ మెప్పుకోసం ఏకవచనంతో ఇప్పుడు మా అధినేతపై నోరు పారేసుకుంటావా అంటూ టిడిపి సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మల్లికార్జున, ప్రస్తుత చైర్మన్ లక్ష్మీదేవి, టిడిపి మండల కన్వీనర్లు గోళ్ళ వెంకటేశులు, ధనుంజయ, శివన్న, శ్రీరాములు, మున్సిపల్ మాజీ చైర్మన్ వై.పి రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గడిచిన ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో గంప మట్టి కూడా తీయలేదని.. ప్రస్తుతం తన సొంత డబ్బులతో కాలువ పనులు ప్రారంభించా రని గుర్తు చేశారు. రూ. 3800 కోట్ల రూపాయలు ఏడాది కాలంలో ఖర్చుపెట్టి కర్నూలు జిల్లా మల్యాల నుండి కుప్పం వరకు లైనింగ్ పనులు చేసి సకాలంలో కృష్ణా జలాలు తీసుకెళ్లడంతో జగన్ పార్టీ నేతలకు కడుపు మండుతోందని ఎద్దేవా చేశారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గత సంవత్సరం ఏపీ స్కూల్ గేమ్స్ రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు హెచ్ఎం రాజేశ్వరి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. తర్వాత మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడల్లో దేశానికి అందించిన పతకాల గురించి.. అతని క్రీడా చరిత్ర గురించి దేశ సేవ గురించి విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత పాఠశాల విద్యార్థులచే క్రీడా పరికరాలు.. జాతీయ పతాకాలు మరి రంగురంగుల జెండాలతో ఉరవకొండ పురవీధుల గుండా క్రీడాకారులచే జాతీయ క్రీడా దినోత్సవం సంబంధించి నినాదాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంతో పాటు ఎంఈఓలు ఈశ్వరప్ప, రమాదేవి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు మారుతి ప్రసాద్, రాఘవేంద్ర, మంజునాథులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : సంసిద్ పాఠశాలలో క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా ఇంటర్ స్కూల్ పోటీలు నిర్వహించారు. సెయింట్ ఆన్స్ పాఠశాల, మాంటిసోరి ఎలైట్ పాఠశాల, శారద మునిసిపల్ పాఠశాల, సంసిద్ పాఠశాల విద్యార్థులు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, త్రో బాల్‌లలో విజేతలకు జాతీయ క్రీడా దినోత్సవం బహుమతులను ప్రధానం చేశారు. క్రికెట్‌లో మాంటిసోరి ఎలైట్ విద్యార్థులు విజేతలయ్యారు, వాలీబాల్‌లో శారదా మున్సిపల్ పాఠశాల విద్యార్థినీలు విజేతలయ్యారు, కబడ్డీ, త్రోబాల్‌లో సంసిద్ పాఠశాల విద్యార్థినీలు విజేతలయ్యారని ప్రిన్సిపల్ మధునిక తెలిపారు. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు తెలుగు తల్లి వేషధారణ, గిడుగు రామమూర్తి పంతులు వేషధారణతో తెలుగు భాష ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా విద్యార్థులు పద్యాలను, తెలుగు భాష గొప్పతనం పాటకు నృత్యాన్ని చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పీఈటి గోపికృష్ణ, తెలుగు అధ్యాపకుడు రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

యాడికిలో ..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని జాతీయ క్రీడా దినోత్సవం., విజన్ హై స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు., మొదట మేజర్ ధ్యాన్ చంద్‌పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజన్ స్కూల్ విద్యాసంస్థల అధినేత విశ్వనాధ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని చదువులో రాణించడంతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని నేడు ప్రభుత్వం ఉన్నత విద్యతోపాటు ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్ క్రీడల్లో కల్పించిందని కాబట్టి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలియజేశారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జరుపుకుంటామని ఆయన భారతదేశానికి హాకీ క్రీడలో 1928, 1932,1936 సంవత్సరాలలో ఒలంపిక్స్ క్రీడలలో హాకీ క్రీడ లో అనేక గోల్స్ చేసి బంగారు పతకాలను కైవసం చేసుకుని దేశ ప్రతిష్టను ఇనుమడింపజేశారని, భారత సైన్యంలో మేజర్‌గా సేవలందించారని గుర్తు చేశారు.

మద్యం వాహనం బోల్తా...

విశాలాంధ్ర-పామిడి: అనంతపురం నుంచి గుంతకల్లు తరలిస్తున్న మద్యం వాహనం శుక్రవారం సాయంత్రం పామిడి పట్టణంలోని సాయి కృప లాడ్జ్ సమీపంలో ముందు వెళ్తున్న బొలెరో వాహనాన్ని తప్పించబోయి డివైడర్ ఎక్కించడంతో అదుపుతప్పి వాహనం బోల్తాపడింది. కొన్ని బీరు బాటిల్లు, మద్యం సీసాలు కిందపడి పగిలిపోయాయి. ఎంత నష్టం కలిగింది అన్న విషయం ఇంకా తెలియాల్సి ఉంది. హైవే పై మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాలకు గురౌతున్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 30, ఆగస్టు 2025

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.2 కోట్లు స్పెషల్ గ్రాంట్

- డీఎంఎఫ్ నిధుల ద్వారా అదనంగా రూ.6.75 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మున్సిపాలిటీకి అభివృద్ధికి స్పెషల్ గ్రాంట్ కింద రూ.2 కోట్లు మంజూరు, పుట్టపర్తి మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు రోడ్ల నిర్మాణానికి కాలువ నిర్మాణానికి వీధిలైట్లు పార్కుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక శాఖ నుంచి మున్సిపాలిటీ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ పుట్టపర్తి పడమర వైపు రోడ్డు నిర్మాణానికి, పుట్టపర్తి ఎయిర్పోర్ట్ రోడ్డు నుంచి కమ్మవారి పల్లి ఎక్స్ రోడ్డు వరకు, పుట్టపర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న రోడ్డు నుంచి బ్రాహ్మణపల్లి బీడుపల్లి రోడ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రోడ్ వరకు రహదారి నిర్మాణానికి మొత్తం రూ.6కోట్లు డిస్ట్రిక్ మినరల్ ఫండ్ కింద మంజూరైనట్టు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ చేతన్ సహకారంతో డిఎంఎఫ్ నిధుల ద్వారా 75 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి తెలిపారు. నిధుల మంజూరుకు అన్ని విధాలుగా సహకారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుకు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ముఖ్యంగా ఈ నిధుల విడుదలకు అన్ని విధాలుగా సహకారం అందించి త్వరగా నిధులు విడుదల చేసిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు, కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని, పోలీస్ శాఖ పరంగా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ శ్రీమతి వి.రత్న శుక్రవారం ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టపర్తి, హిందూపురం, పెనుగొండ, ధర్మవరం, కదిరి సబ్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశామని, విగ్రహాల నిమజ్జన సమయంలో అనుచరించాల్సిన నియమాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాలోని అన్ని విగ్రహాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రాంతాల వారీగా విగ్రహాల వద్ద గస్తీలు చేపడుతున్నారన్నారు. విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రదేశాలు కూడా వివిధ శాఖల అధికారులతో కలిసి గుర్తించామన్నారు. డీజేల అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఊరేగింపు సమయంలో ఎవరూ కూడా రెచ్చగొట్టే విధంగా వ్యవహరించ రాదన్నారు. నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలు వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బందోబస్తులో భాగంగా అత్యాధునిక సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తూ ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు, పీస్ కమిటీలు సంయుక్తంగా కృషి చేయాలని ఇప్పటికే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ నియమ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి తెలియజేశామన్నారు. వినాయక ఊరేగింపులో మద్యం సేవించిన వారు ఉండకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిమజ్జన ఊరేగింపు ప్రారంభించి నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సూచించారు. క్రమ పద్ధతిలో విగ్రహాలను తీసుకెళ్లి నిమజ్జనం చేసేందుకు కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అసాంఘిక శక్తులు, అల్లరిమూకలపై ప్రత్యేక నిఘాఉంచామన్నారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

కరాటే క్రీడాకారులను అభినందించిన కలెక్టర్..

విశాలాంధ్ర-ధర్మవరం : కలెక్టర్ చేతన్ ధర్మారం కరాటే క్రీడాకారులను శుక్రవారం అభినందించారని కరాటే జూడో కోచ్ ఇనాయత్ భాషా తెలిపారు. జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా పుట్టపర్తిలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జేసీ అభిషేక్ కుమార్ జిల్లా క్రీడల డి.ఎస్.డి.ఓ ప్రభు హాజరరయ్యారు. కరాటే ప్రదర్శన చూసిన అనంతరం వీరి చేతుల మీదుగా సర్టిఫికెట్లను జాతీయ మెడల్స్‌ను అందజేశారు.

అర్హులైన వారందరికీ 1వ తేదీనే పెన్షన్లు

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1 వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయాలని కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను శుక్రవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. జిల్లాలో మొత్తం 36,793 పెన్షన్లలో వికలాంగుల పెన్షన్లు 35,078, హెల్త్ పెన్షన్లు 1,715 ఉన్నాయి. వీటిలో 27,527 పెన్షన్ల పునఃపరిశీలన పూర్తయింది. 7,163 మంది వివిధ కారణాలవల్ల అర్హత కోల్పోయినట్లు తేలిందన్నారు. ఈ అనర్హులైన వారందరికీ ప్రభుత్వం అప్పీల్ చేసుకునే సదుపాయం కల్పించిందని. మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మునిసిపల్ కమిషనర్ వారి లాగిన్ ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు అప్పీల్ చేసుకోవచ్చునన్నారు. పెన్షన్ పునఃపరిశీలనకు అప్పీల్ చేసిన వారందరికీ సెప్టెంబర్ 1 , 2 తేదీలలో యథాతథంగా పెన్షన్ పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

మెరుగైన వైద్యం అందించండి

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆకస్మికంగా ధర్మవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ రికార్డులను పరిశీలించారు. వార్డులలో వైద్య చికిత్సలు పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్, రికార్డుల నిర్వహణ, శుభ్రత, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కౌంటర్ ను తనిఖీ చేసి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. శుభ్రత విషయంలో ఎలాంటి రాజీపడకూడదన్నారు. అనంతరం ఆసుపత్రిలో 100 పడకల సదుపాయం ఉన్నప్పటికి ఓ.పి. విభాగం మరింత విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

తెలుగుభాష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ పాఠశాలలో తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నట్లు పాఠశాల కరెస్పాండెంట్ నిర్మలాదేవి తెలిపారు. తదుపరి గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ కవులు కవయిత్రులు, రచయితలవేషధారణలో విద్యార్థుల అలంకరణ అందరినీ ఆకట్టుకుంది. తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

బీబీ పట్టణంలోని రుషి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. వ్యాసరచన, పాటలు, ఉపన్యాస పోటీలను నిర్వహించారు పాఠశాల డీన్ భాస్కర్‌రెడ్డి సీఏఓ రవీంద్ర చేతుల మీదుగా హెడ్మాస్టర్ బహుమతులను అందజేశారు. ఏవో రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి

విశాలాంధ్ర-ధర్మవరం : మున్సిపల్ కౌన్సిల్ సమావేశ సమాచారాన్ని కౌన్సిలర్లకు అందరికీ మూడు రోజులు ముందుగా ఇచ్చే విధంగా గట్టి చర్యలు చేపట్టాలని, పట్టణ సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు తప్పనిసరిగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశమును చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. అజెండాలోని 29 అంశాలను చదివి వినిపించారు. కానీ ఈ అంశాలలో 25వ అంశంలో గుడ్ విల్ పద్ధతిపై చైర్మన్ తో సహా కౌన్సిలర్లు అభ్యంతరాలు చేయడంతో దానిని మాత్రం ఆమోదింప బడ లేకుండా కౌన్సిల్ తీర్మానం చేశారు. మిగిలిన 28 అంశాలకు కౌన్సిల్ తీర్మానం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ ప్రకటించారు. కౌన్సిలర్ అయిన మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, జెసిబి రమణ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, కేతా లోకేష్ మాట్లాడుతూ పార్థసారధి నగర్ లో గత 15 రోజులుగా దుర్వాసనగా కొళాయి ద్వారా నీరు వస్తోందని అధికారులకు తెలియజేసిన కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. హిందూ స్మశాన వాటిక తీవ్రంగా అపరిశుభ్రతతో నిండి ఉందని వచ్చే నెలలో పెద్దల పండుగను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా కరోనాలో మున్సిపల్ కొంతమంది కార్మికులను నియమించిందని, కేవలం 400 రూపాయలకు దినసరి వేతనం వారికి సరిపడదని జీతాలు పెంచాలని తెలిపారు. ప్రమాదాలు జరగకముందే బండ గుంతను తప్పనిసరిగా పూడ్చివేయాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ ఆఫీస్ కు కట్టే గుట్టలు విషయంలో అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని, అది ఎందుకు అలా జరుగుతుందో? మాకు అర్థం కాలేదని, ప్రజలు ఇప్పటికే కట్టలేని స్థితిలో ఉన్నారని, మరలా వచ్చే సమావేశంలో ఈ గుట్టలను తగ్గించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కరోనా సమయంలో తీసుకున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాల పెంపు మన చేతుల్లో లేదని, ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు వస్తేనే చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ సాయి కృష్ణ, డి ఈ వీరేష్ కుమార్, ఆర్వో ఆరిఫ్, టిపిఆర్ఓ విజయభాస్కర్, టిపిఓ అలివేలమ్మ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌రెడ్డి వారి పల్లిలో ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని ఎన్ రెడ్డి వారి పల్లి గ్రామానికి చెందిన నారాయణమ్మ ఇంట్లో చోరీ జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాలు.. నారాయణమ్మ అనారోగ్యం కారణం చేత చికిత్స నిమిత్తం గత పది రోజుల క్రితం బెంగుళూరులోని తన కుమారుల ఇంటికి వెళ్లింది. శుక్రవారం ఉదయం గ్రామానికి చేరుకొని ఇంటి తలుపులు తీయగా బీరువా తెరిచి వుండి తన చీరలు, ఇతర సామగ్రి చిందరవందరగా పడి ఉండటం గమనించింది. ఇంటి వెనుక ద్వారం తెరిచి ఇంట్లో ఉన్న విలువైన పట్టు చీరలు, రెండు జతల చెవి కమ్మలు,నాలుగు వేల నగదు, విలువైన ఎల్ఐసి బాండ్లు,ఇంటి పత్రాలు, యాభై కిలోల బియ్యం బస్తా అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళితే వినాయక నిమజ్జనం తర్వాత వచ్చి పరిశీలిస్తామని పోలీసులు తెలిపారని అన్నారు.

నోటీసులు అందుకొన్న దివ్యాంగులు అప్పీల్ చేసుకోవాలి..

విశాలాంధ్ర-అగళి : దివ్యాంగుల వెరిఫికేషన్‌లో భాగంగా వివిధ కారణాలతో ప్రభుత్వం నుంచి నోటీసులు అందుకొన్న అభ్యర్థులు ఈనెల 31 లోపు ఎంపీడీఓ కార్యాలయంలో అప్పీల్ చేసుకోవాలని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. పాత సదరం పత్రాలతో పాటు ఇటీవల కొత్తగా జారీ చేసిన సదరం పత్రాలతో ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి : మున్సిపాలిటీలో నెలకొన్న నీటి సమస్యపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పందించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కె.ఎస్ దిల్షాదున్నిసా బహావుద్దీన్ తెలిపారు. శుక్రవారం ఆయన కదిరికి పార్నపల్లి నుంచి వచ్చే త్రాగునీటి పంపింగ్ (దొరిగల్లు పంప్ హౌస్)లో రెండు మోటార్ల సహాయంతో కదిరికి తాగునీరు అందిస్తున్న తరుణంలో కాలిపోయిన మోటార్ స్థానంలో కొత్తది ఏర్పాటు చేయడంతో యథావిధిగా అన్ని వార్డులకు నీటి సరఫరా ఉంటుందని తెలిపారు. సకాలంలో సహకరించిన మున్సిపల్ కమిషనర్ కె.కిరణ్ కుమార్ డీఈ, ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు అభినందనలు తెలిపారు.

విజయనగర శాసనంలో అద్భుతమైన తెలుగు

విశాలాంధ్ర-గోరంట్ల : మండలంలోని మేరెడ్డిపల్లి పొలాల్లోని ప్రాచీన శాసనంలో అద్భుతమైన తెలుగు భాష వచనంలో ఉందని చరిత్రకారుడు శ్రీ మైనా స్వామి విశ్లేషించారు. ఆగస్టు 29 తెలుగు భాష దినోత్సవం సందర్భంగా చరిత్రకారుడు కొందరు ఉపాధ్యాయులతో కలిసి అద్భుతమైన శాసనంలోని అంశాలను చదివి వినిపించారు. హరిహర రాయల కుమారుడైన రెండో బుక్కరాయలు సామాన్య శకం 1388లో మేరెడ్డిపల్లి గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం వ్యవసాయ అభివృద్ధి కోసం చెరువును తవ్వించడం చిత్రావతి నది నీటిని కాలువ ద్వారా చెరువుకు మళ్లించడం వంటి విషయాలను అద్భుతమైన తెలుగులో రాయించారు. 138 నాటికి తెలుగు భాష చందోబద్ధమైన పద్యాల రూపంలో గ్రాంథికంలో ఉండేది కానీ మేరెడ్డిపల్లి దశమంద శాసనంలోని వచనం ఎంతో సరళంగా ఉండడమే గాక అక్షరాలు గుండ్రంగా అందంగా వరుసలు వరుసగా ఉన్నాయి శాసనంలో వాడిన పదాలను బట్టి విజయనగర సామ్రాజ్యంలోని పెనుకొండ సీమలో తెలుగు భాష తేనె వంటి మధురంగా ఉండేదని అందుకు మేరెడ్డిపల్లి శాసనం సజీవ సాక్ష్యం అని మైనా స్వామి వివరించారు. రాజులు కార్య కర్తల పేరు తర్వాత గారు అని అచ్చ తెలుగులో సంబోధించడం తెలుగుభాష అభివృద్ధికి చిహ్నామని పేర్కొన్నారు. అంతటి గొప్ప తెలుగుభాషను రాసిన కర్త పేరు శాసనంలో లేకపోవడం గమనించవచ్చు. ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నాగేంద్ర, పరిశోధకులు శ్రీ చరణ్ నాగభూషణ ఆంజనేయులు శాసనాన్ని పరిశీలించిన వారిలో ఉన్నారు. పొలాల్లోని శాసనాన్ని మ్యూజియంకు తరలించాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు భాషకు వన్నెతెచ్చిన మహనీయుడు గిడుగు రామమూర్తి

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ ,ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషకు అందాన్ని చేర్చిన మహనీయుడు ఆంధ్ర దేశంలో వ్యవహారిక భా షో ఉద్యమానికి మూల పురుషుడు గిడుగు వెంకట రామమూర్తి అని మహనీయుడని కొనియాడారు. అలాగే నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా క్రీడలు ఆడటం వల్ల పిల్లలు మంచి శారీరక ఎదుగుదలతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు హాఫీజ్, బషీర్, ఎస్ఎస్ మూర్తి, రామారావు, రాజగోపాల్, సుధారాణి, స్రవంతి, ఎస్ఎస్ఎస్ పిఓలు డి శివన్న, కే.రవికుమార్, ఎం.శ్రీలేఖ పాల్గొన్నారు.

కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో..

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు హాకీ మాంత్రికుడు మేజర్ జానాద్, తెలుగు భాష కోవిదుడు గిడుగు రామ్మూర్తి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ, తెలుగు భాషకు వారు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోపాల్, ఉపాధ్యాయులు విశ్వేశ్వరయ్య, పీఈటీలు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

హరీష్ పాఠశాలలో ..

విశాలాంధ్ర-కదిరి: మండలంలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో శుక్రవారం తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ మాట్లాడుతూ తేనెకన్నా తియ్యనిది, పాలమీగడల కన్నా స్వచ్ఛమైనది మన తెలుగు భాష అని,దేశ భాషలందు తెలుగు లెస్సని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని తెలిపారు. తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతినే తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటా మని గుర్తు చేశారు. తెలుగు భాషతో పాటు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు సూచించారు.

మున్సిపల్ కార్యాలయంలో ..

విశాలాంధ్ర-హిందూపురం : మున్సిపల్ కార్యాలయం నందు శుక్రవారం తెలుగు భాష దినోత్సవంను కౌన్సిల్ హాల్ వద్ద ఘనంగా నిర్వహించారు. దేశ భాష లందు తెలుగు లెస్స అని కొనియాడిన బాషా తేనే లాంటి భాష మనది, పట్టు లాంటి భాష మనది. మన జీవన సంగమునకు మూలమైన బాష తెలుగుభాషను కాపాడుకుందాం,. తెలుగుబాషాభివృద్ధికి పాటుపడదామని మున్సిపల్ చైర్‌పర్సన్ డిఈ. రమేష్‌కుమార్, కమిషనర్ మల్లికార్జున కౌన్సిలర్లు పేర్కొన్నారు. తెలుగుతల్లి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. జై తెలుగుతల్లి, జోహార్ గిడుగు రామ్మూర్తి అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యం కోసం తెలుగుబాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేశారని, తెలుగు భాష మాధుర్యం చాటిచెప్పారన్నారు. తెలుగు వారిని మదరాసీలు అనే రోజుల్లో తెలుగు భాష కు వన్నెతెచ్చి తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు నందమూరి తారకరామారావని, వీరువురిని స్మరించుకోవాలని, కమ్మనైన భాష తెలుగుభాషను మరవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు : ఆర్డీఓ

విశాలాంధ్ర-ధర్మవరం: రెవెన్యూ డివిజన్ పరిధిలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు, జరిమానా, కేసులు నమోదు చేస్తామని ఆర్డీఓ మహేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడతుఊ జ్వాలాపురం వద్ద జాతీయ రహదారి పక్కన ప్రత్యేక చెక్‌పోస్టు ఏర్పాటు చేశామని, చెక్‌పోస్ట్‌లో రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు ప్రత్యేక బృందాలుగా విధులు నిర్వహిస్తారన్నారు. అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తేలితే ఊరుకోబోమన్నారు. అనుమతి పొందిన ఇసుకను మాత్రమే రవాణా చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన సతీష్ (30 సంవత్సరాలు) అనే వ్యక్తి దుర్గా నగర్ నుండి టూ వీలర్ లో గిర్రాజ కాలనీ వద్ద గల పెట్రోల్ బంకులో పెట్రోల్ తీసుకొని తిరిగి ఇంటికి వస్తుండగా, టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న దుర్గా నగర్ కు వెళ్లే దారి మలుపులో టూవీలర్ అదుపు తప్పి కిందకు పడిపోయాడు. దీంతో తనకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కూలి మగ్గం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవాడు. మృతునికి భార్య, కుమారుడు కూతురు కలరు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన ఉదయ్ కిరణ్ అనే వ్యక్తి పట్టణం నుండి కేతిరెడ్డి గారికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా, ఎర్రగుంట సర్కిల్ వద్ద ఎదురుగా వస్తున్న టూవీలర్ ఉదయ్ కిరణ్ ఇరువురు పరస్పరం ఢీకొన్నారు. ఉదయ్ కిరణ్‌కు తలకు తీవ్రమైన గాయాలు కావడంతో స్థానికులు గమనించి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులు తరలించారు.

గర్భిణీలకు సేవ చేస్తే తల్లిని పూజించినట్లే..

విశాలాంధ్ర-లేపాక్షి : తల్లి బిడ్డల క్షేమం ఓ ఇంటి నాలుగు దిక్కులలో వెలుగునిచ్చే దీపంలా కష్టాలను నష్టాలను ఓర్చి కుటుంబ పోషణలో ఇంటి పెద్దదిక్కుగా ఉండే ఆడబిడ్డకు సేవలు అందిస్తే తల్లిని పూజించినట్టేనని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరణం రమామని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణి అక్కచెల్లెమ్మల శ్రీమంత వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట వేద పండితుల ఆశీర్వాదంతో ప్రారంభమైన కార్యక్రమం ప్రతి గర్భిణీకి కుంకుమ పసుపు చీర సాంప్రదాయ బద్ధంగా అందజేశారు. ప్రాథమిక కేంద్రంలో ప్రతివారం వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలు సుమారు 200 మందితో పాటు 50 మంది గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఆశా వర్కర్లకు పసుపు కుంకుమ అందజేశారు. శ్రీమంత వేడుకల్లో ఎంపీటీసీ లలితమ్మ హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ భార్య రాధమ్మ రమా నందన్ కుటుంబ సభ్యులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆలయ చైర్మన్ భగవంతుడు నా తల్లితండ్రులు ఆశీర్వాదం ఉన్నంతవరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, గ్రామీణ ప్రాంతాల నుండి వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు అవసరమైతే వైద్యులు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. టీడీపీ పొలిటికల్ మండల కోఆర్డినేటర్ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ బీజేపీ మండలాధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇంతటి సేవా కార్యక్రమాలు అందించడమే కాకుండా గర్భిణీల పట్ల ఇంటి పెద్దన్నగా శ్రీమంతాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ చైర్మన్ ఉన్నత స్థానానికి చేరుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం గర్భిణీలు మాట్లాడుతూ కుటుంబ సభ్యునిగా మాపై అభిమానంతో పుట్టినింటిని తలిపించేలా శ్రీమంతాలు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయనకు లేపాక్షి దుర్గా వీరభద్ర స్వాముల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ చిరంజీవి సుబ్రహ్మణ్యం వైద్య సిబ్బంది రామా నందన్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు..

11కెవి విద్యుత్ లైన్ ఎత్తు పెంచేందుకు చర్యలు

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని రత్నగిరి,బి.జి హళ్లి,రొళ్ల విద్యుత్ సబ్ స్టేషన్ల నుంచి చుట్టూ ప్రక్కల గ్రామాలకు ప్రస్తుతం ఉన్న 11కెవి విద్యుత్ లైన్ ఎత్తును పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు మడకశిర విద్యుత్ శాఖ ఏడిఏ రఘు తెలిపారు. శుక్రవారం ఏడిఏతో పాటు,రొళ్ల ఏఇ నిజమోద్దీన్,లైన్ మెన్ నరసింహమూర్తి లతో కలసి విద్యుత్ లైన్ ఎత్తు పెంచే మరమ్మత్తు పనులు చేపట్టే విద్యుత్ లైన్ ను వారు పరిశీలించారు. తద్వారా 11కెవి లైన్ ఎత్తు పెంచి విద్యుత్ సరఫరా ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్ట నున్నట్లు ఏడిఏ రఘు తెలిపారు.

రికార్డు స్థాయిలో వినాయకుని లడ్డూ వేలం

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల పరిధిలోని గోవిందరాజులపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు ప్రసాదం వేలం పాటలో అత్యధికంగా 2 లక్షల 65 వేల రూపాయలు పాడి లడ్డూను దక్కించుకున్నారు. గోవిందరాజులపల్లిలో గత ఏడాది జరిగిన వేలంలో లక్ష నలభై వేల రూపాయలు పలకగా ఈ సంవత్సరం అదే గ్రామానికి చెందిన రంగంరెడ్డి సిద్దారెడ్డి అత్యధికంగా పాడి లడ్డూ కైవసం చేసుకున్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని రాళ్లపల్లి శంకరగల్లు రైతు సేవ కేంద్రం పరిధిలో రైతులకు సంబంధించిన పంట పొలాలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ వేరుసెనగ కంది పొలాలను చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వర్షాలు అధికంగా పడటం వలన వేరుశనగలు ఆకుమచ్చ తెగులు బూడిద కుళ్ళు తెగులు పంటను ఆశిస్తున్నాయని.. ఈ తెగులు వల్ల పంట దిగుబడిలో ప్రభావం చూపుతోందని తెగులు నివారణ కోసము ఎక్స్ కొనజల్ అనే మందును లీటర్ నీటికి 2 ఎంయల్ కలిపి పిచికారి చేసి.. కంది పంట వేసిన రైతులను మొక్కలను ఒత్తుగా ఉంచకుండా 20 సెంటీమీటర్లకు మొక్కను పెంచాలని బలహీనమైన మొక్కలను తొలగించమని రైతులకు మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ మాట్లాడుతూ కంది పంటలో వెర్రి తెగులు ఆశించకుండా 60 రోజులకు 90 రోజులకు ఒమిట్ 2 యం.యల్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలన్నారు.

పాఠశాలకు గ్రైండర్, లైట్ల వితరణ

విశాలాంధ్ర-హిందూపురం : మలుగూరు గురుకులంలో చదివి అత్యున్నత స్థానాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న తల్లిఒడి లాంటి పాఠశాల భోజనశాలకు పూర్వ విద్యార్థులు రూ.35 వేల రూపాయల విలువ కలిగిన గ్రైండర్ను పాఠశాలకు వితరణ చేశారు. అలాగే వసతి గృహంలో విద్యార్థులకోసం సుమారు 60 లైట్లును వితరణ చేశారు. సాకే రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ బెంగళూరు గ్రైండర్ సమకూర్చగా, డి.లక్ష్మీనారాయణ అనే పూర్వ విద్యార్థి హైవే అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ఇంజనీర్ 60 ట్యూబ్లైట్లను విద్యార్థుల వసతి గృహానికి సమకూర్చారు. ప్రిన్సిపాల్ బి.వి.రమణ బాబు, సూపరింటెండెంట్ ఆనంద్‌లు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను విస్మరించిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-పుట్టపర్తి : కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ ఆవుటల రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులు యూరియా ఎరువులను దాచిపెట్టి ఫర్టిలైజర్ మాఫియా కృత్రిమ కొరత సృష్టించి చిన్న సహకార రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 70 వేల ఎకరాల్లో వరి పంట సాగులో ఉందన్నారు. గతంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎక్కడికక్కడ రైతులకు ఎరువులు, యూరియా అందజేశామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మద్దతుతో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి సరిపడా ఎరువులు తీసుకు రావడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా తక్షణమే రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. సూచనలు సలహాలు ఇచ్చేందుకు కృషి విజ్ఞాన కేంద్రం తరఫున సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, కన్వీనర్ రవి నాయక్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి చెరువు భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కన్యాకుమారి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రిషికేశవరెడ్డి, ఎస్సీ సెల్ నియో జకవర్గపు అధ్యక్షుడు గంగిశెట్టి, సోషల్ మీడియా అధ్యక్షుడు అన్వర్, పట్టణ వైసీపీ కార్యదర్శి విజయ నాయక్, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ఆణిముత్యం ధ్యాన్‌చంద్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రపంచంలో అత్యంత క్రీడాకారులు ఒకరు ధ్యాన్చంద్ అని వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జన్మదిన పురస్కరించుకొని ఘనంగా క్రీడల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. యూనివర్సిటీకి ఆడిన ఆరుగురు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, పావని, పుష్పావతి, హైమావతి, సరస్వతి, మీనా, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ పాఠశాలలో ఘనంగా క్రీడోత్సవ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయ్ భాస్కర్‌ను ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ క్రీడల్లో చక్కటి ప్రతిప చూపిస్తే ప్రభుత్వ ఉన్నత విద్యతో పాటు ఉద్యోగాలు కూడా రిజర్వేషన్ కోటాలో లభిసాయని తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 30, ఆగస్టు 2025

యాడికిలో డ్రై డే ఫ్రైడే

విశాలాంధ్ర-యాడికి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పాత పోలీస్‌స్టేషన్, వేములపాడు రోడ్డులో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో నీటి తొట్లను పరిశీలించి లార్వా ఉన్నచో తొలగించి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. మురికి కాలువల్లో అ బెట్ స్ప్రే చేశారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పక మలేరియా, డెంగీ, టైఫాయిడ్, చికున్ గున్యా, రక్త పరీక్షలు చేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ సిహెచ్ఓ జుబేదా సూపర్వైజర్ లు రాంప్రసాద్ గౌడ్ శోభారాణి హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ స్వర్ణలత హెల్త్ అసిస్టెంట్ మదిలేటి పాల్గొన్నారు

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కూటమి ప్రభుత్వం రైతులకు కొత్తపట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రారంభించనుంది. పుస్తకం లోని వివరాలు తెలిసేలా యాప్ను అందుబాటులో ఉంచారు. యాజమాన్య హక్కు పత్రంలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం బొమ్మనహాళ్ మండలంలోని రీ సర్వే జరిగిన బందూరు, నేమకల్లు, బొమ్మనహాళ్, కురువళ్లి, ఉద్దేహాళ్, సింగేపల్లి, శ్రీధర ఘట్ట, తదితర గ్రామాలకు పట్టదారు పాస్పుస్తకాలు వచ్చాయి. వీటిని పూర్తిస్థాయిలో పరిశీలించి, రైతులకు ఇస్తామని తహసీల్దారు ముని వేలు సూచించారు.

సీఎం సహాయనిధి పేదల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలోని 30మంది లబ్ధిదారులకు రూ.15.62 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి సాయం లక్షలాది నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శ్రీనివాసులు సహకారంతో సీఎం సహాయనిధి మంజూరు అయినట్లు లబ్ధిదారులు తెలిపారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రం లో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారు. శుక్రవారం వినాయక పండగ మూడో రోజు కావడంతో నిమజ్జనానికి సన్నద్ధమయ్యారు. ఎస్సై సాగర్ ఆదేశాల మేరకు పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీస్ సిబ్బంది విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. డప్పులు, మేళ తాళాలు, రంగులు, బాణాసంచా, గణపతి పప్పా మోరియా అంటూ నిమజ్జనానికి పయనమయ్యారు.

వేలం పాటలో రూ.8వేలు లడ్డు

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం వినాయక చవితి సందర్భంగా దేవస్థాన యాగశాల లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి విశేష ఆరాధన, త్ర్యయాహ్నిక దీక్షలో (3వరోజు)అథర్వ శీర్ష గణపతి ఉపనిషత్,గణపతి మూల మంత్ర హెూమము, మహా పూర్ణాహుతి, నిర్వహించ బడినది, అనంతరం శ్రీ గణపతి స్వామి వారికీ సమర్పించిన ప్రసాదం వేలంపాటలో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ డి.నాగేశ్వరరెడ్డి రూ. 8వేలకు శ్రీ స్వామి వారి ప్రసాదం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయరాజు, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: తెలుగు భాష దినోత్సవాన్ని కళ్యాణదుర్గం లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తెలుగు భాష పై మక్కువ ఉన్న పాఠకులు, ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. కళ్యాణ్ దుర్గం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో తెలుగు తల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. పలు విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులు తెలుగదల్లి విగ్రహం వద్ద తెలుగు భాష గొప్పదనాన్ని పాటల రూపంలో ప్రసంగాల రూపంలో వినిపించారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞాన భారతి విద్యా సంస్థల అధినేత రమేష్ బాబు ఆధ్వర్యంలో తెలుగుతల్లి విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహులు, రమేష్ చౌదరి, నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో తెలుగుతల్లి విగ్రహానికి పూల మాల వేశారు.

పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆత్మీయ ఆహ్వానం

విశాలాంధ్ర-పెనుకొండ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో శనివారం పెనుకొండ పట్టణంలోని దర్గా సర్కిల్‌లో రాయలసీమ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తి శేషులు పరిటాల రవీంద్ర 67వ జన్మదినము సందర్భంగా ' పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహవిష్కరణ చేస్తున్నారు. ఈ కార్యక్రమములో కూటమి నాయకుల,పరిటాల రవి తో కలిసి పనిచేసిన టీడీపీ సీనియర్ నాయకులు, పరిటాల రవి అభిమానులు,రేషన్ డీలర్లు, మహిళ నాయకురాళ్ళు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇంచార్జీలు,కార్యకర్తలు, పెనుకొండలి పట్టణ మండల ప్రజానికం అందురూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పట్టణ కన్వీనర్స్ శ్రీరామ్ యాదవ్, రూరల్ కన్వీనర్ ఈశ్వర ప్రసాద్,పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ప్రధానాచార్యులు వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగుభాష గొప్పతనం గురించి తెలియజేశారు. ఉపాధ్యాయులు మాతృమూర్తిని, మాతృభాషను, మాతృదేశమును మరిచిననాడు మానవ మనుగడ కష్టం అవుతుందన్నారు. తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని ఉపాధ్యాయులు పద్యాల రూపంలో, పాటల రూపంలో తెలియజేశారు. జాతీయ క్రీడా దినోత్సవ కారకులైన ధ్యాన్ చంద్ యొక్క గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నాటసారా రహిత జిల్లాగా అనంతపురం

విశాలాంధ్ర-అనంతపురం: నాటసారా రహిత జిల్లాగా అనంతపురం జిల్లాని ప్రకటించడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో నవోదయం 2.0 పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 104 గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. నాటుసారా నిర్మూలనపై ఎప్పటికప్పుడు రైడ్స్ చేయాలన్నారు. ఎక్సైజ్ పోలీస్ అధికారులు కూడా వేగవంతంగా ఆలోచించి నాటుసారాని దూరం పెట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులోభాగంగా నవోదయం 2.0, నాటసార నిర్మూలన కార్యక్రమం.. కంట్రోల్ రూమ్ నంబర్ 14405.. నాటసారాని తరిమికొడదాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ ఎక్సైజ్ శాఖ రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి, ఎక్సైజ్ సీఐలు సత్యనారాయణ, సునీల్, సాగర్, సోమశేఖర్, సునీత, జయనాథ రెడ్డి, ఎస్ఐ జకీర్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా అక్రమ నిల్వలు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: జిల్లాలో యూరియా అక్రమ నిలవలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి పెన్షన్ పంపిణీ, పీఎం కుసుమ్ - భూ ఐడెంటిఫికేషన్, ఈపీటీఎస్ పత్రాల అప్‌లోడ్, యూరియా లభ్యత, ధరలు, జీఎస్ డబ్ల్యుఎస్ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేఆధార్ వెరిఫికేషన్ మరియు జనన సర్టిఫికేట్ చర్యల నివేదిక, ఆధార్ ప్రత్యేక శిబిరాలు, పౌరులందరి ఈ కేవైసీ , "తల్లికి వందనం" ఈ కేవైసీ పెండింగ్ ఫెయిల్యూర్ పేమెంట్స్, 5 నుండి 20 సంవత్సరాల పిల్లల కోసం తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్..తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా యూరియా అక్రమ నిల్వలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎక్కడైనా యూరియా అవసరమైతే వెంటనే అక్కడికి తరలించి రైతులకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఐ ఎఫ్ ఎం ఎస్ పోర్టల్‌లో స్టాక్‌ను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. యూరియా పై అక్రమాలు జరిగినా, స్టాక్ వారియేషన్ వస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ పిడి నర్సయ్య, వ్యవసాయ శాఖ జెడి వై.వి.సుబ్బారావు, జిల్లా సర్వే అధికారి విజయ శాంతి, జిఎస్ డబ్ల్యు ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్, ఆర్డీవోలు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్ లు తదితర అధికారులు పాల్గొన్నారు.

అన్ని చెరువులకు నీరు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రత, ఇతర అంశాల్లో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్-6 లో ఉండేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, మున్సిపాలిటీలలో శానిటేషన్, ఇరిగేషన్, ఐసిడిఎస్, యూరియా, విద్యుత్ శాఖ, ఏపీఐఐసి భూ సమస్యలు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, తదితర శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల అమలులో రాష్ట్రంలో అనంతపురం జిల్లా 4వ స్థానంలో నిలవడం పట్ల మున్సిపల్ కమిషనర్లకు అభినందనలు తెలిపారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాణ్యత మరింత పెంచాలన్నారు. సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మున్సిపల్ సేవల పరిధిలో రోజు ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నారా, మీ పరిధిలో చెత్తకుప్పలను 24 గంటలలోపు తొలగిస్తున్నారా లేదా, మున్సిపాలిటీలో డ్రైనేజీలు పరిశుభ్రం చేస్తున్నారా అన్న అంశాలకు సంబంధించి మరింత పురోగతి చూపించాలని, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్లు పరిశీలన చేయాలన్నారు. ఈ అంశంలో జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉండేలా పనిచేయాలన్నారు. జిల్లాలో 304 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉండగా, ప్రతి చెరువులకు నీరు నింపేలా, భూగర్భజలం పెంచేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. రైతు సేవ కేంద్రాలు, డిసిఎంఎస్ లలో అవసరమైన చోట ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో 21 సబ్ స్టేషన్ లో ఉండగా, వాటి చుట్టూ భూమి తీసుకుని సోలార్ ప్లాంట్లు పెట్టి గ్రీన్ ఎనర్జీని జనరేట్ చేయడం కోసం పీఎం కుసుమ్ కింద 111 మెగావాట్ల సోలార్ జనరేషన్ కోసం అవసరమైన 499.5 ఎకరాలకు సంబంధించిన భూమి అవసరమవుతుందని, ఇందుకు సంబంధించి ప్రైవేట్ భూమిని రైతుల దగ్గర కొంటామని కంపెనీ వారు చెబుతున్నారని, ఇందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుంతకల్లు, సింగనమల, రాయదుర్గం నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల కోసం ఒక్కోచోట 50 ఎకరాల భూమిని గుర్తించాలని తహసీల్దారులను ఆదేశించారు.

పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణకు భారీగా తరలి రండి

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం పార్టీ కోసం ఎనలేని సేవలందించి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నేనున్నానని భరోసా కల్పించి అనంతపురం జిల్లాలో ప్రతి కార్యకర్త ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి స్వర్గీయ మాజీ మంత్రి పరిటాల రవీంద్ర అని మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి అన్నారు. గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ గుత్తాబాలకృష్ణ చౌదరి మండల నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ పెనుగొండ పట్టణంలో బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుగొండ మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 30వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకొని పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్నిఆవిష్కరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ పిలుపుమేరకు ఈ కార్యక్రమానికి గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాలని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్,మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో చైర్మన్ బెల్లాల చెరువు చంద్ర,పాయల రమణ, రవిమోహన్ మనోహర్, మండల నాయకులు నిమ్మల శ్రీధర్, షేక్ అజ్మతుల్లా, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, నిడిమామిడి, వేణు, జయరామ్, డైరెక్టర్ నబీర సూల్, దేవాంగం శ్రీనివాసులు, రవినాయక్, కురుబ మహేంద్ర, వెంకటేష్,భాస్కర్ రెడ్డి, అమానుల్లా, రఫీక్, ఉస్మాన్ ఖాన్,నరసింహులు, లక్ష్మీ నరసు, గంగం పల్లి సుబహన్, రోహిత్, రుద్ర, కలీమ్ ఖాన్,దాదాపీర్, చాంద్ బాషా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషను మరవరాదు

విశాలాంధ్ర-ధర్మవరం: తెలుగు భాషను మరవరాదని లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి వెంకటేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ తెలుగు పండితులు జై సింహా ను, ఫిజికల్ డైరెక్టర్ రామ కోట, నాగార్జున, మల్లేష్, ప్రతాపులను ఘనంగా లైన్స్ క్లబ్ వారు సత్కరించారు. అనంతరం తెలుగు భాష ఔన్నత్యాన్ని గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు పి ట్టా వెంకటస్వామి, పల్లె వేణుగోపాల్ ,గోశే రాధాకృష్ణ, వేణుగోపాల్ ,వెంకట పార్థసారథి ,రాజీవ్ నేత తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో... పట్టణంలోని కొత్తపేటలో గల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని కరెస్పాండెంట్ చాంద్బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చాంద్ భాషా మాట్లాడుతూ తెలుగు భాష తియ్యదనాన్ని పూర్వికులు ఎంతో చాటి చెప్పారని, నేటి కాలంలో కూడా తెలుగు భాష అవునత్యాన్ని అందరూ అనుసరించాలని తెలిపారు. తెలుగు భాషను మరవరాదని తెలిపారు. అనంతరం పాఠశాలలోని తెలుగు పండితులైన నాగ శేషు ,నాగభూషణం లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతి ప్రాంగణంలో తెలుగు మాతృభాషా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా కళాజ్యోతి కార్యవర్గం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కళాజ్యోతి అధ్యక్షులు కుంటిమల నారాయణ, ముఖ్యఅతిథిగా అనంతపురం జనప్రియ కవి ఏలూరు యంగన్న పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు సభాధ్యక్షులు మాట్లాడుతూ తెలుగు మాతృభాష ఎక్కడికి వెళ్ళినా ఆ భాషను మనము మరవరాదని తెలిపారు. అంతేకాకుండా తెలుగు భాష తల్లి లాంటిదని, ఆంగ్లభాష వ్యామోహంలో పడకుండా, ఎక్కువగా తెలుగు భాష పై ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అనంతరం కళాజ్యోతి కార్యవర్గ సభ్యులు కూడా తెలుగు భాష యొక్క అవునత్యాన్నివారు వివరించారు. తదుపరి ప్రముఖ నాట్యాచార్యులు డాక్టర్ పట్నం శివప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ గురుకుప్ప సంగీత నృత్య కళానికేతన్ విద్యార్థులు అనంతపురం వారిచే కూచిపూడి నృత్య వైభవంతో పాటు జానపద నృత్యములు అంగరంగ వైభవంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు ప్రేక్షకులనుఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి తెలుగు భాషా పండితులు, కవులు తెలుగు భాష గూర్చి, వాటి ప్రాధాన్యతకు వచ్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజ్యోతి కార్యదర్శి బి. రామకృష్ణ, డైరెక్టర్లు రమేష్, మధుసూదన్ ,సింగనమల రామకృష్ణ జగ్గా వేణుగోపాల్ ,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను తనిఖీ చేసిన కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక కమ్యూనిటీ వైద్యశాలను శుక్రవారం ఆసుపత్రి కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణంలో పరిశుభ్రత,ఓ.పి రిజిస్టర్ లో రోగుల సంఖ్య,అందుబాటులో ఉన్న మందుల వివరాలను సూపరిండెంట్ రమేష్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డు లోవున్న రోగులను ఆప్యాయంగా పలకరించి వారికి అందిస్తున్న చికిత్స గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమిప్రభుత్వం మడకశిర శాసనసభ్యులు టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల సహకారంతో గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో నిత్యం అందుబాటులో వైద్యులను నియమించిందని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాడిపశువులకు దాణ పంపిణీ

విశాలాంధ్ర-అగళి: స్థానిక పశువైద్యా కార్యాలయంలో గురువారం పాడిరైతులకు జడ్పీటీసీ ఉమేష్,ఎంపీపీ రేణుక కామరాజు సింగల్ విండోఅధ్యక్షులు కుమార్‌స్వామి, మండల కన్వీనర్ తిప్పేస్వామి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, చేతుల మీదుగా పశువుల దాణాపంపిణీ చేసారు. పాడి రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం పశువులు దాణాను పంపిణీ చేస్తున్నాట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిసి సెల్ నాయకులు రాజగోపాల్, షౌకత్ అలీఖాన్, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు బాష జాతీయ క్రీడోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని స్థానిక శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం పాఠశాల డైరెక్టర్ కె.చిత్తయ్య కరస్పాండెంట్ పి.రూప,ఏవో ఎస్.ఆర్ నాగరాజప్ప ప్రిన్సిపాల్ మహేష్ ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామ్మూర్తి మరియు లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాడుక భాష అనే విలక్షణ అంశాన్ని ప్రతిపాదన పెట్టి దాని వ్యాప్తి కోసం,సఫలత కోసం వ్యవహారిక భాషా ఉద్యమాన్ని నడిపి తన జీవితాన్ని ఫణంగా పెట్టిన గొప్ప సంఘసంస్కర్త తెలుగు భాష,సాహిత్య వైతాళికులలో ఒకరు,సవర భాష లిపికర్తగా,భాషా శాస్త్రవేత్తగా గిడుగు చరిత్ర కెక్కారు.కనుక ఆయన స్ఫూర్తితో అమ్మ భాష పరిరక్షణకు నడుం బిగిద్దాం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం జాతి ఆయనకిచ్చే నిస్వార్థ దేశభక్తికి ప్రతీక,క్రీడలు గతం నుంచి పాఠాలు నేర్చుకోవడానికి,వర్తమాన సవాళ్లను విశ్లేషించి భవిష్యత్తు కోసం బాటలు వేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్రపంచ జల వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని వెలిచలమల పంచాయతీలో జల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఇండస్ ఇండ్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో నిర్మించిన రెండు నీటి కుంటల సంరక్షణ పనులను పల్లె సంఘం సభ్యులు,ఎఫ్ ఈ ఎస్ సిబ్బంది పరిశీలించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. పర్యావరణ వ్యవస్థను రక్షించడానికి నీటి అవసరం ఎంతలా వుందో ప్రజలకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో పల్లె సంఘం సభ్యులు,ఉపాధి హామీ,ఎఫ్ ఈ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలం మంగపురం గ్రామము నందు శుక్రవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ జడ్జి రాజేష్ ,డి.ఎస్.పి నరసింగప్ప, తాహసిల్దార్ స్వాతి, న్యాయవాది శ్రీరాములు, ప్రత్యూష, గ్రామ మాజి సర్పంచు చంద్రకాంతమ్మ,మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, పాల్గొని ప్రజలకు బాల్య వివాహలు, బేటి బచావో బేటిప డావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో డీఎస్పీ నర్సింగప్ప ఎస్సీ, ఎస్టీ, చట్టాల గురించి వివరించారు. తాహసిల్దార్ స్వాతి, చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలని విన్నవించారు, వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు 18సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయకూడదని ఆడపిల్లల ఆరోగ్యము జాగ్రత్తగా చూసుకోవాలని అందు కోసం ప్రభుత్వం అనేక రకమైన పౌష్టికాహారం అందిస్తున్నదని అలాగే అనేక మంది భక్తులు ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, ఇతరులు పాల్గొన్నారు.

వైభవంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, దర్గాహెూన్నూరు, గోవిందవాడ, గోనేహాళ్, ఉంతకల్లు, ఉంతకల్లు క్రాస్, దేవగిరి, నేమకల్లు, బండూరు, సిం గానహళ్లి, ఉప్పరహాళ్, ఎల్బీనగర్, తది తర గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఊరేగించారు. యువకులు డప్పులు వాయిస్తూ రంగులు చల్లుతూ హంగామా చేశారు. జై..గణేశా..జైజై గణేశా అంటూ కేరింతలు కొట్టారు. విగ్రహాలను హెచ్చెల్సీ కాలువలో నిమజ్జనం చేశారు. ఎస్ఐ నబీరసూల్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల కళాశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని మాధుర్యాన్ని కళాశాలలోని బాలికలకు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు శివలింగప్ప మాట్లాడుతూ తెలుగు భాష నేడు రాష్ట్ర భాష పాలన బాస చాలామణి అవుతుందని కనకాభిషేకం పొంది మృతుభాషల సరసన ఉందని ఆవేదన వ్యక్తం చెందారు. పిడుగు వెంకట రామమూర్తి దంపతుల జీవిత చరిత్ర ఆయన సవర భాషకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రమీల శ్రీనివాస్ అనురాధ వైస్ ప్రిన్సిపల్ లలిత విద్యార్థినీలు కళాశాల సిబ్బంది తెలుగు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.

తెలుగు భాషాలోనే తీయదనం

విశాలాంధ్ర-ధర్మవరం: తెలుగు భాషలోని తీయదనం ఉంటుందని ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన విశేషమైన సేవలను వారు కొనియాడారు. తెలుగు భాష కర్ణ తల్లి వంటిదని పరభాష వ్యామోహం విడనాడాలని తెలిపారు. అనంతరం తెలుగు అధ్యాపకులు మల్లికార్జున మాట్లాడుతూ తెలుగు భాషను మనము మరువరాదని, ఆ భాషతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుళాయి రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో....విద్యతోపాటు విలువలు, సంస్కారం విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలి.. బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వనిత వాణి తెలిపారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులలో విలువలను పెంపొందించినందుకు ప్రతిభ పాట, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఈ పోటీలలో విజేతలైన నయన్ లక్ష్మి, యు. కాత్యాయని, ఎస్. సిపా లకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు బహుమతులను, సర్టిఫికెట్ పంపిణీ చేశారు. తదుపరి తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని తెలుగు అధ్యాపకులు పెద్దన్నను మానవతా సంస్థ సభ్యులు శాలువా మెమెంటోతో సత్కరించారు. అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మంజునాథ్, కార్యదర్శి కోనాపురం సాయి ప్రసాద్, ప్రిన్సిపాల్ వనిత వాణి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య జీవితంలో సుఖవంతులను చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చిన్న తంబి చిన్నప్ప, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.